بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 21.04.2023 (Telugu)**

# హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం విజ్ఞానవంతమైన ఉపదేశముల ఆధారంగా నిష్ఠాపరత వివరణ, దానిని పొందుటకు ఆదేశము చేసిన దుఆ ఆమోదించబడు పవిత్ర ఘడియ శుక్రవారము రోజున వస్తుంది

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 21.04.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

రమజాన్ గడిచిపోయినది. రమజాన్‌లో ప్రార్థనలు చేసినవారు, తమలో ప్రత్యేక మార్పులు కల్పించుకొనుటకు ప్రణాళికలు రచించుకొని ఆలోచించిన విధంగా వాటిని అమలుపరచలేక పోయినవారు, చాలా మంది ఉండవచ్చు. చాలా మంది ఈ రకమైన ఉత్తరములు నాకు వ్రాస్తున్నారు.

ఇట్లనిరి. శుక్రవారము ఒక పవిత్ర రోజు. దుఆ ఆమోదము కొరకు ఒక ప్రత్యేక ఘడియ ఈ రోజున వస్తుంది. మనము ఆశించిన విధంగా లేదా ఒక విశ్వాసి గడపవలసిన విధంగా రమజాన్ రోజులు గడవకున్నను నేడు మనము ఇట్లు ప్రతిజ్ఞ చేయవలెను, దుఆ చేయవలెను. అల్లాహ్ తఆలా మన బలహీనతలను విస్మరిస్తు, మనందరిని కరుణిస్తు అల్లాహ్ తఆలా మనతో ఆశించిన విధంగా మనము మన జీవితములను శాశ్వతంగా గడుపుటకు మనందరిని అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా చాలా దయామయుడు. మన దుఆల ఆమోదము కొరకు రమజాన్ నెలలోని శుక్రవారము రోజున మాత్రమే దుఆలు ఆమోదించబడే ఘడియ వస్తుందని అతడు చెప్పలేదు. శుక్రవారపు సామాన్య విశిష్టతను ప్రస్తావించాడు.

కావున నేడు మనము ఈ రమజాన్ తర్వాత తమ నిష్ఠాపరత ప్రమాణమును పెంచుకుంటామని, ఇందుకు ప్రయత్నిస్తామని, అల్లాహ్ తఆలా సామీప్యమును పొందుటకు కృషి చేస్తామని, వచ్చే శుక్రవారము వరకు తమ ప్రార్థనలను అల్లాహ్ తఆలా కొరకు ప్రత్యేకిస్తుంటామని, అనంతరం ప్రతి శుక్రవారమునకు గల మధ్య కాలమును తమ ప్రార్థనలు, సత్కర్మలతో అలంకరించుకొనుటకు కృషి చేస్తుంటామని, ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తామని, రమజాన్‌లో మాలో పవిత్ర మార్పులకు రచించుకున్న ఈ కార్యక్రమమును ఏదో కారణము వలన ఆచరించలేకపోయాము కాని వచ్చే రమజాన్ వరకు పూర్తి చేయుటకు ప్రయత్నిస్తామని నేడు మనము మన దుఆలలో ప్రతిజ్ఞ చేసినచో ఇది నిజమైన నిష్ఠాపరతను కలిగించును. మనము స్వచ్ఛమైన రీతిలో తమ ప్రార్థనలు, తమ కర్మలను అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు నిర్వహించినప్పుడు అందరికంటే గొప్ప ఉపకారి, దయామయుడు, కరుణామయుడైన అల్లాహ్ తఆలా

మనము ఈ రమజాన్‌లో ఆచరించిన సత్కర్మల శుభములను మనకు అందించును.

సారాంశమేమనగా నిష్టాపరతయే అసలైన విషయము. నిలకడగా అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుటయే ముఖ్యము. దైవభీతి, అతని ప్రీతిని పొందుటయే ప్రధానం. ఇది ఉన్నచో, ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇచ్చుటను మరచిపోవు ఈ ప్రాపంచికములో మనము తిరిగి పోనిచో ఈ రమజాన్‌లో మనము ఎలా ప్రార్థనలు చేసినను ఎంత వరకు తమ సంస్కరణకు ప్రయత్నించినను అల్లాహ్ తఆలా వాటిని ఆమోదిస్తు మనలను కరుణించును.

ఈ ప్రాథమిక సూత్రమును మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. ఈ లక్ష్యమును పొందుటకు ప్రతి అహ్మదీ ఎల్లప్పుడు తమ ముందుంచుకోవలెను. మనము స్వయంగా మన జీవితములను నిష్టాపరతతో నడుపుకొంటూ, అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందుతూ గడిపినచో మనము మన పిల్లలు, మన భావి తరాలకు ఆదర్శంగా నిలబడగలము. తద్వారా పుణ్యములు ఒక తరం నుండి మరో తరం వరకు కొనసాగుతుండును.

నిష్టాపరత ఉద్దేశముపైనే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చాలా దృష్టి సారించారు. మన నిష్టాపరత ప్రమాణములు పెరగడానికే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పంపబడ్డారు. ఒక సందర్భమున వారిట్లనిరి. సత్యము, విశ్వాసపు కాలము మరల రావాలని, హృదయములలో నిష్టాపరత కలుగాలని నేను పంపబడ్డాను. ఈ పనులే నా ఉనికి నిజమైన ఉద్దేశములు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము ప్రవకృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ అయిన వారి కాలము ప్రళయ దినము వరకు కొనసాగును. ఇందులో వారి (అ)ను విశ్వసించేవారే సత్యముపై స్థిరంగా ఉంటూ తమ ప్రార్థనల ప్రమాణములను పెంచుకొనువారు. ఈ ఉద్దేశము ఒక నెల ప్రార్థనలు లేదా పుణ్యముల ప్రయత్నములతో నెరవేరదు. మనము మన ప్రార్థనలను సదా కొనసాగిస్తూ నిలకడగా ఉన్నచో వారి (అ)తో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానముకు వారసులమగుదుము. అల్లాహ్ తఆలా వారి (అ)కు ఇట్లు తెలిపెను. నేను నీతో, నీ ప్రియులతో ఉన్నాను. మనము మన జీవితములను ఈ విధంగా గడుపుతున్నచో మనము మన కర్మలతో ప్రపంచానికి ఇట్లు సందేశము ఇచ్చినవారమగుదుము. మీరు అల్లాహ్ తఆలాతో సజీవ అనుబంధము కలిగించుకోదలచినచో రండి! మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ నిజమైన బానిసను స్వీకరించండి.

నిజమైన నిష్టాపరత ఏమిటి? దానిని ఎలా పాటించాలో, నిష్టాపరునితో అల్లాహ్ తఆలా ఎలా వ్యవహరిస్తాడనే విషయమును తెలుపుతు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నిజమైన నిష్టాపరతతో మూర్ఖత్వము జత కలవదు. స్వచ్ఛమైన నిష్టాపరతతో ఒక కాంతి ఉండును. దీనినే అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. ఓ విశ్వాసులారా! మీరు నిష్టాపరులుగా స్థిరంగా ఉన్నచో, అల్లాహ్ తఆలా కొరకు నిష్టాపరత గుణము స్థిర ప్రార్థనను అవలంభించినచో అల్లాహ్ తఆలా కూడ మీలో ఇతరులలో వ్యత్యాసము ఏర్పరచును. ఆ వ్యత్యాసము ఏమనగా మీకొక కాంతి ప్రసాదించబడును. ఆ కాంతి మీ పనులు, మాటలు, శక్తులు, ఇంద్రియాలలో చేరును. మీ తెలివి తేటలలో కూడ కాంతి వుండును. మీ వాక్యములలో కూడ కాంతి ఉండును. మీ కండ్లలో కూడ కాంతి ఉండును. మీ చెవులు,

నాలుకలు, మీ ఉపన్యాసములు, మీ ప్రతి కదలిక, నిలకడలో కాంతి ఉండును. ఈ స్థాయిని ఒక విశ్వాసి, నిష్టాపరుడు పొందుటకు కృషి చేయవలెను. రమజాన్ గడిచిపోయినను మనము ఈ స్థాయిని పొందుటకు ప్రయత్నించవచ్చును. మనలోని ఈ స్థాయిని పొందిన వారు అదృష్టవంతులు.

ఈ కాలము ప్రత్యేకంగా షైతాన్ దాడుల కాలమని మనము గుర్తుంచుకోవలెను. అతడు తన సర్వ సాకులు, కుట్రలు, ఆయుధములతో దాడి చేస్తున్నాడు. ఇటువంటి తరుణంలో మనము గతము కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా వైపు మోకరల్లవలసిన అసవరమున్నది. టీవీ కావచ్చును, సోషల్ మీడియా కావచ్చును లేదా ఇతర ప్రసారాలు కావచ్చును, పిల్లల పాఠశాలలు లేదా వారి కార్యక్రమాలు కావచ్చును ప్రతి చోట షైతాన్ దజ్జాల్ ద్వారా వల పన్నినందున అల్లాహ్ తఆలా కరుణించనిదే దాని నుండి మోక్షము పపొందుట అసాధ్యమే. షైతాన్ దాడుల నుండి మనము మన పిల్లలను రక్షించుకొనుటకు ఇప్పుడు మనము అన్నిటికంటే ఎక్కువ చింతించవలెను. ఇందుకు తల్లిదండ్రులు, జమాఅత్ వ్యవస్థ కూడ కృషి చేయవలెను. ఈ ఉద్ధేశము కొరకు ప్రతి వివేకి, యువ అహ్మదీ నిష్టాపరత ఉన్నత ప్రమాణమును పొందవలెను. అప్పుడే మనము మన సంతానమును షైతాన్ దాడుల నుండి రక్షించుకోగలము. రమజాన్ తర్వాత మనము నిశ్చింతగా కూర్చొనక తమ ఖుర్ఆన్ విద్య, ధార్మిక అవగాహనను పెంచుకొనుటకు ప్రయత్నించవలెను.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా నా అనుయాయులకు వ్యతిరేకులు, విరోధులపై అంతిమ దినము వరకు విజయము అందిస్తుందుననే విషయము నిజమే. కాని గమనించదగిన విషయమేమనగా కేవలం నా హస్తమున బైఅత్ చేసి, తమలో అనుచరణ స్థితిని పూర్తిగా కల్పించుకోనంత వరకు నా అనుయాయులలో ప్రతి ఒక్కరు చేరలేరు. ఇట్లనిరి. దృఢ సంకల్పము, దుఆతో బైఅత్‌ను ఆచరించనంత వరకు కేవలం నోటితో అంగీకరించిన మాత్రాన ఏమియును ప్రయోజనము లేదు. పూర్తిగా నా బోధనను ఆచరించనంత వరకు ఎవరు నా గృహములో ప్రవేశించలేరు. అల్లాహ్ తఆలా నా గృహము గురించి ఇట్లు వాగ్దానము చేసెను. اِنِّیۡ اُحَافِظُ کُلَّ مَنۡ فِی الدَّارِ (ఇన్నీ ఉహాఫిజు కుల్ల మన్ ఫిద్దార్) అనగా నీ నాలుగు గోడల మధ్య నున్న వారిని నేను రక్షింతును.

హుజూర్ (అ) ఇట్లనిరి. షైతాన్ లాహౌల్‌తో పారిపోవునని మీకు తెలుసు. కాని కేవలం నోటితో లాహౌల్ చదవడంతోనే పారిపోయే అమాయక షైతాన్ కాదు. యదార్థమేమనగా అణువణువునా లాహౌల్ ఇమిడిన వ్యక్తి, అనుక్షణం అల్లాహ్ తఆలాతోనే సహాయము, సహకారము అశిస్తు, అతనితోనే శుభము పొందదలచిన వారు మాత్రమే షైతాన్ నుండి రక్షించబడుతారు.

మరొక సందర్భమున వారు (అ) ఇట్లనిరి. దుఆలో అయస్కాంత శక్తి ఉంటుంది. అది ప్రయోజనము, శుభమును తన వైపు ఆకర్షిస్తుంది. దైవ గ్రంథమునకు మానవుడు ప్రాధాన్యత నిస్తూ, దాని ప్రకారము ఆచరించనంత వరకు మానవుని నమాజులు సమయ వృథాయే అగును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక హదీస్‌లో ఇట్లు గలదు. నమాజ్ ప్రార్థన మూలము. మనము ఈ మూలమును పొందుటకు కృషి చేసినప్పుడు నమాజ్‌తో పాటు ప్రార్థన హక్కు చెల్లించినవారమగుదుము. అల్లాహ్ తఆలా సామీప్యము పొందినవారమగుదుము. బాహ్య నమాజులు వాస్తవానికి ఎలాంటి ప్రయోజనము

కలిగించ లేవు. మస్జిదులకు వెళ్లి నమాజులు చదువుతారు కాని దౌర్జన్యములో హద్దులు మీరిన వారు అనేక మంది వున్నారు.

మన నమాజులు ఎలా ఉండవలెనో సూచిస్తూ హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ఇట్లనిరి. నమాజ్ వల్లనే కష్టములన్ని దూరమవుతాయి, అన్ని ఆపదలు తొలగిపోతాయి. కాని నమాజ్ అనగా సామాన్య ప్రజలు ఆచారముగా సలుపే నమాజ్ కాదు. మానవుని మనసు కరిగిపోయే నమాజ్ అది. దాని వలన ఏకైక దేవుని ఆస్థానములో మానవుడు లీనమవుతాడు, కరిగిపోతాడు.

నమాజుల హక్కు చెల్లించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కల్పించుగాక! మన సంతానమును వారి, వారి తరాలకు రక్షణ కల్పించు నమాజులకు అలవాటు పడేలా చేయుదుము గాక! ఈ కాలములో దజ్జాల్ నాశనమవుతాడని అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో వాగ్దానము చేశాడు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరిన హక్కును చెల్లించువారిలో మనము చేరినచో మనమెంతో అదృష్టవంతులము. ఈ హక్కును చెల్లించుటకు రోధన, దుఃఖము, శ్రద్ధ అనే సూత్రమును హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనకు తెలియజేశారు. ఈ స్థాయిని పొందుటకు మీ పగలు, రాత్రి ఏ ఘడియ కూడ దుఆలతో ఖాళీగా వుండకూడదని వారు (అ) సూచించారు. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు కూడ దుఆ చేయండి, అల్లాహ్ తఆలా దుష్టులు, వ్యతిరేకుల దాడి నుండి రక్షించుగాక! పాకిస్తాన్‌లో ఉంటున్న అహ్మదీయులు సైతం తమ కొరకు దుఆలు చేయండి. మూడు, నాలుగు రోజులు లేదా ఒక వారపు దుఆలు కాక ఎల్లప్పుడు దుఆలు చేయండి. తమ జీవితములను అల్లాహ్ తఆలా ఆదేశముల ప్రకారము మలచుకోండి. బుర్కీనాఫాసూ, బంగ్లాదేశ్, అల్‌జజాయిర్‌తో పాటు ప్రపంచములోని ప్రతి దేశ అహ్మదీయుల కొరకు దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా ప్రతి అహ్మదీని శత్రువుల దాడి నుండి రక్షించుగాక! మనము మనలో పవిత్ర మార్పులు కల్పించుకొనుటకు, దుఆలు చేయుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! అనంతరం ఆయా దుఆలను ఆమోదించుగాక! ఆమీన్

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ
عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ
لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*